నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,22 నవంబర్ 2024

డీలర్ల దుకాణాలు తనిఖీకి ఆరు స్క్వాడ్ టీములు

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడ జిల్లాలో విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు డీలర్ల దుకాణాలు తనిఖీ నిర్వహించుటకు జిల్లా వ్యవసాయ అధికారి, కాకినాడ ఎన్.విజయ్ కుమార్ ఆరు స్క్వాడ్ టీములను ఏర్పాటు చేయడం జరిగినది. ఒక సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారి మరియు స్థానిక వ్యవసాయ అధికారి ని కలిపి ఒక స్క్వాడ్ టీముగా ఏర్పాటు చేసారు. దాళ్వా సీజన్‌కు సంబంధించి నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడమే ఈ స్క్వాడ్ టీముల ముఖ్య ఉద్దేశం. ప్రతి మండలంలోని ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు డీలర్ షాపులు మరియు పార్సెల్ ఏజెన్సీలను ఈ స్క్వాడ్ టీములు తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు ఎరువులు విక్రయించడం, నాణ్యత లేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మకము మరియు ఏ విధమైన అవకతవకలు ఉన్నచో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడిన అని తెలియజేయుచున్నాము. ఇప్పటివరకు జిల్లాలో రికార్డులు సక్రమముగా నిర్వహించని, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ సరిగా లేని డీలర్ షాపులు 12.0836 లక్షల విలువ చేసే 462.26 కేజీల పురుగు మందులు స్టాక్ మరియు 19.65 లక్షల విలువ చేసే 74.34 మెట్రిక్ టన్నులు ఎరువులను అమ్మకము నిలిపివేసినారు అని జిల్లా వ్యవసాయ అధికారి, కాకినాడ ఎన్. విజయ్ కుమార్ తెలిపినారు.

మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

- మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది
- ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు
- పలువురు మత్స్యకారులను ఘనంగా సన్మానించిన కలక్టర్
- గోదావరి నదిలోకి విడుదల చేసిన 35 లక్షల చేప పిల్లలు -కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: మత్స్యకార కుటుంబాల జీవనోపాధి ప్రమాణాలను పెంచే దిశగా వారిలో సాంకేతిక కూడిన వృత్తి నైపుణ్యాన్ని పెంచి, మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం ఉదయం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ సమీపంలో కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులతో కలిసి 35 లక్షల చేప పిల్లలను గోదావరి నదిలో వదిలారు. తొలుత కలెక్టర్ పి ప్రశాంతి మత్స్యకారుల సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకునే కార్యక్రమాలను చేపట్టాలన్నది ముఖ్య ఉద్దేశమన్నారు. మత్స్య సంపద ను పెంచేందుకు మన రాష్ట్రంలో వున్న వనరులను సద్వినియోగం చేసుకోవా లన్నారు. మత్స్య సంపదను పెంపొందించే దిశగా పారిశ్రామిక అభివృద్ధి కోసం ,ఆక్వా సంబంధిత పరిశ్రమలు,మత్స్య ఉత్పత్తుల ఎగుమతులు ఆధారిత వాటిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మత్స్యకారుల్లో వృత్తి నైపుణ్యం పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మత్స్యకారులు వేటాడి తీసుకొచ్చిన మత్స్య సంపదను మెరుగైన ఫలితాలు సాధించే విధంగా అప్గ్రేడ్ చేస్తూ మార్కెట్ సౌకర్యాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిపేర్కొన్నారు.

ఇందుకు సంబంధించి ఆయా విద్యా సంవత్సరంలో కొంత మంది విద్యార్థులకు ఆక్వా ఉత్పత్తుల పట్ల మరిన్ని మెళకువులను నేర్పాల్సిన అవశ్యకత ఉందన్నారు. మత్స్యకారులకు అందుబాటులో ఉన్న మత్స్య శాఖా పరంగా చేపట్టిన కార్యక్రమాలు, మత్స్య అభివృద్ధిలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ కమ్యూనిటీ, పరిశోధనకేంద్రాలసామర్థ్యతను పెంచుకుం టూ వెళుతున్నామన్నారు. గతంలో సహజ సిద్ధంగా మాత్రమే మత్స్య కారులు వేటాడే వారన్నారు. నేడు విడుదల చేసిన 35 లక్షల చేప పిల్లలు మరో ఆరు నెలల్లో మత్స్యకారులు వేటాడేందుకు చేపలు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మత్స్య సీడ్స్ తయారు చేసేందుకు 4,5 నెలలు ముందు నుండే మత్స్యశాఖ చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తుందన్నారు. మత్స్యసంపదను మార్కెట్‌కు అనుగుణంగా స్టోరేజ్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. మత్స్యకారుల పిల్లలు సంప్రదాయ వృత్తి పారిశ్రామిక వైపు దృష్టిని సారిస్తూ ఎదగాలన్నారు. విదేశాల్లో డ్రై ఫిష్‌కు చాలా డిమాండ్ ఉందని అందుకు అనుగుణంగా మన మత్స్య ఉత్పత్తులను మార్కెట్ సామర్థ్యాన్ని పెంపొందించుకునే సోలార్ డ్రై దిశగా అవకాశాలను మెరుగుపరుచు కోవాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ సుస్థిరమైన మత్స్య సాగు,రోజురోజుకు తగ్గుతున్న తరుణంలో సహజ వనరుల్లో మత్స్య సంపదను ఏవిధంగా కాపాడుకోవాలనే మెలకువలు నేర్చుకోవాలి అన్నారు.

రోజురోజుకు వాతావరణంలో వస్తున్న మార్పుల కు అనుగుణంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని నూతన సాంకేతిక మెలకువలు నేర్చుకోవడం ద్వారా మన జీవనోపాధికి అవసరమైన మత్స్య సంపదను కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. ప్రతి ఏడాది నవంబర్ 21వ తేదీన మత్స్యకారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలువురు మత్స్యకారులను ఘనంగా సన్మానించినట్లు పేర్కొ న్నారు. ఈసందర్భంగా.ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు చదువుతో పాటుగా ఫీల్డ్‌లో చేపపిల్లల ఉత్పత్తి మరియు పెంపకంలో శిక్షణ పొందిన 75 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, తాహ సిల్దార్ పివికుమార్,ఎంపీడీవో శ్రీనివాసరావు,డిఎఫ్‌సిఎస్ ఎం.సత్తి బాబు,ఆర్ట్స్ కళాశాల ఫాకల్టీ కె.దుర్గారావు, రవితేజ, రఘువీర్, విద్యార్థులు, మత్స్యకార సంఘాలు ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

- అభ్యర్థి బొర్రా గోపి మూర్తి పర్యటన

కూనవరం,మేజర్ న్యూస్ : కూనవరం మండల కేంద్రంలోని వివిధ యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న పాఠశాలలోని ఉపాధ్యాయులను ఈరోజు క్యాంపెయిన్‌లో భాగంగా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన బొర్రా.గోపీమూర్తి మండలంలో ముందుగా కూనవరం ఉపాధ్యాయులను కలిసి ఉప ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించాలని కోరారు.అలాగే కోతులగుట్టలోని,కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతూ ఉద్యమాలకు అండగా నిలుస్తామని, సమస్యలపై శాసనమండలిలో ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారిధిగా ఉండి ఆందోళనల్లో, పోరాటాల్లో ప్రత్యక్షంగా మీ తోడుగా పనిచేస్తానని మీ సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అదేవిధంగా మర్రిగుండెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కలిసి మాట్లాడడం జరిగింది. ఆశ్రమ బాలికల పాఠశాల నర్సింగపేట కూడా వెళ్ళడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ బాబు, జిల్లా కార్యదర్శులు, పండా.కిష్టయ్య, నాగేశ్వరరావు,డి.వి.వి సత్యనారాయణ,చారి, కన్నా రావు, నాగేశ్వరరావు, రాంబాబు, బాబు,సుబ్బారావు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎంఎల్ఏ దంపతుల వితరణ

కూనవరం,మేజర్న్యూస్ : కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామంలో నిన్న రాత్రి తెల్లం ముత్తయ్య అనే గ్రామస్తుని ఇల్లు అగ్నికి ఆహుతి అయి నిరాశ్రయులైన కుటుంబానికి రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి భాస్కర్ గారు బాధితులకు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బాధితులకు ఇళ్ళు కట్టించే బాధ్యత తీసుకుంటానని, అధైర్య పడవద్దు అని బాధితులకు హామి ఇవ్వడం జరిగింది.అదేవిధంగా నిత్యావసర వస్తువులు ఇంటి సామాన్లు కూడా ఇచ్చి అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం నిరోష, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ కూనవరం మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్, సీనియర్ నోముల సత్యనారాయణ, సాయిలి రాజేష్, నలజాల శ్రీకాంత్, తెలుగు యువత చింతం సాయి కిరణ్, దగ్గుబల్లి వినోద్, శ్రీను, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జడ్డంగి హౌస్ హోల్డ్ సర్వేలో ఎంపీడీవో

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని జడ్డంగి పంచాయతీలో నిర్వహిస్తున్నహౌస్ హోల్డ్ సర్వేను ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హౌస్ హోల్డ్ సర్వే లో జియో టెగింగ్ ఇంటింటికి వెళ్లి సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు గృహస్తులకు వివరించారు. సర్వే వల్ల ఇంటిని గుర్తించనంతో పాటు ప్రభుత్వ పథకాలు లబ్ధి దారులకుసక్రమంగా అందుతాయన్నారు. అలానే ఎన్ పి సి ఎల్, హౌస్ టాక్స్ రివిజన్ పనులను తనిఖీ చేయడం జరిగింది.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు

- ఉద్యోగ అవకాశాలు అందించే కోర్స్ బిఎస్సీ ఫిషరీస్
- జిల్లా మత్స్య శాఖాధికారి కె.కరుణాకరరావు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం-2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం జరిగింది. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫిషరీస్ కోర్సును విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మారుతున్న పరిస్థితులకు, సాంకేతికతకు అనుగుణంగా ప్రవేశపెడుతున్న కోర్సులలో అనేక అవకాశాలు ఉన్నాయని,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అత్యాధునిక సదుపాయాలతో నిర్వహిస్తున్న ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు రాబోయే రోజులలో ఉత్తమ అవకాశాలను పొందుతారని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు దీటుగా ఫిషరీస్ విద్యార్థులకు ప్లేస్మెంట్స్ తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆక్వా రంగంలో విద్యార్థులకు ఉన్న అవకాశాలను వివరించారు. స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు, విధానాలను విద్యార్థులకు వివరించారు. సముద్ర పర్యావరణ వ్యవస్థల రక్షణ, ప్రపంచవ్యాప్తంగా మత్స్య సంపదపై ఆధారపడిన కోట్లాది మంది జీవనోపాధి వంటి విషయాలను వివరించారు. విద్యార్థులు చేపల పెంపకం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుకొని, స్థిరమైన ఫిషింగ్ పద్ధతుల అమలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఎస్సీ ఫిషరీస్ కోర్స్ ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. గౌరవ అతిథి కాకినాడ ఎస్ జి ఎస్ ఆక్వా సొల్యూషన్స్ తాళ్లూరి మధు చేపల పెంపకం మరియు ఉత్పత్తి, పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ వేడుకలకు సీఎం ఎఫ్ ఆర్ ఐ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ కె. ధన రాజు ప్రత్యేక ఆహ్వానితులు విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి , డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఫిషరీస్ విభాగాధిపతి డాక్టర్ కె నరసింహమూర్తి, అధ్యాపకులు ఎండి అలీ ఖాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

- ఏళ్ల తరబడి మూలుగుతున్న కోట్లాది రూపాయల నిధులు విడుదలతో గ్రామాలకు మహర్దశ
- ఎమ్మెల్యే నానాజీకి అభినందనలు తెలిపిన మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : గత 5సంవత్సరాల పట్టి అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్న కాకినాడ రూరల్ మండల గ్రామాలు ప్రస్తుత శాసనసభ్యులు పంతం నానాజీ కృషితో అభివృద్ధితో పరుగులెడుతున్నాయని, ఆయన కృషి మరువలేనిదని తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్ నానాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎప్పటినుంచో విడుదల కాని స్టాంప్ డ్యూటీ నిధులు శాసనసభలో చర్చించి ఒక్క రోజులోనే విడుదల చేయించిన ఘనత నానాజీకే దక్కుతుందని అన్నారు. స్టాంప్ డ్యూటీ రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం స్టాంప్ డ్యూటీ నిధులు సుమారు 6 కోట్ల రూపాయలు పంచాయతీలకు నేరుగా ఖాతాలలో పడడంతో పారిశుద్ధ్య సిబ్బంది జీతాల కోసం ఇబ్బందులు పడవలసిన పనిలేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా వైసిపి హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి వేసిన కొళాయి పైపులు ప్రస్తుతం పాడైన స్థితిలో ఉండడంతో మరల వాటిని తీసివేసి కొత్త పైపులైను నిర్మాణానికి నిధులు వెచ్చించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే రమణయ్యపేట గ్రామంలో ఏపీ ఐఐసీ కాలనీ తో పాటు మిగిలిన ప్రాంతాల్లో నీళ్ల ట్యాంకులు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆ పనులు పూర్తి పారదర్శకతతో జరుగుతున్నాయని ప్రతి పనిని ఎన్డీఏ నాయకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాకే ముందుకు సాగుతున్నాయని దీనికి కృషి చేస్తున్న పంతం నానాజీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభలో సమయాన్ని వృధా చేయకుండా ప్రజానాయకుడిగా గ్రామాల్లో అన్ని సమస్యలను తీర్చేందుకు ప్రజా నాయకుడిగా పంతం నానాజీ కృషి చేయడం పట్ల ప్రతి ఒక్కరూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారని అనిల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామయ్యపేట గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాయుడు అనిల్ పరిశీలించారు.

పసుపు పీతల పెంపకంవల్ల ప్రయోజనంపై కలెక్టర్ ఆరా

అమలాపురం,మేజర్న్యూస్ : పసుపు పీతల హేచరీ స్థాపనకు ప్రతిపాదించిన చిరయానం ప్రాంతాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పరిశీలించి మత్స్యకారుల ద్వారా పసుపు పీతల హేచరీ స్థాపన మూలంగా కలిగే లబ్ధిని గూర్చి ఆరా తీశారు.ఈసందర్భంగా ఆయన పసుపు పీతల పెంపకం మత్స్యకారులతో సంప్రదింపులు జరిపి పసుపు పీతల హేచరీకి అనుగుణంగా భౌగోళిక స్థితిగతులు స్థానికంగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమిళనాడులో పసుపు పీతల హేచరీ నుండి పీతల సీడును రవాణా చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని 50 శాతం పీతల సీడు సుమారు 1300 కిలోమీటర్ల రవాణా మూలంగా చనిపోతున్నాయని వారు తెలిపారు. స్థానికంగా హేచరీ స్థాపించడం మూలంగా తమకు సులభతరంగా సీడ్ లభ్యమై పీతల పెంపకానికి లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. సుమారు రెండు కోట్ల 75 లక్షలతో హేచరీని స్థాపించడం ఈ ప్రాంత మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నదన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ టి.డోలాశంకర్ బృందం ఇప్పటికి ఈ ప్రాంతాన్ని సందర్శించి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. త్వరలో హేచరీ స్థాపనకు కార్యాచరణను రూపొందించి ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, తాసిల్దార్ పి.సునీల్ కుమార్, ఎఫ్‌డిఓ సిహెచ్.గోపాలకృష్ణ, గ్రామ మధ్య సహాయకులు, లోవరాజు, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘాల హర్షం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి బ్రాహ్మణ సంఘాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. దేవాదాయ శాఖకు సంబంధించి ఆలయాలలో ట్రస్ట్ బోర్డు నియామకంలో ఖచ్చితంగా ఒక బ్రాహ్మణుడుని నియమించేందుకు శాసనసభలో బిల్లు ఆమోదించారు. ఇప్పటికే ఆయా ఆలయాల అర్చకులు ఆలయ ట్రస్టు బోర్డుకు ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా ఉన్నారు. మరో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందినవారిని సభ్యునిగా నియమించేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ద్వారా అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించడం పట్ల బ్రాహ్మణ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాల ప్రతినిధులు ఖండవల్లి హనుమంత రావు, శేషాచార్యులు, వాడపల్లి సుందర శేషావతారం, పుట్టకొండ వెంకటాచార్యులు, డి.హెచ్.వి.సాంబశివరావు, బాబి, పెద్దింటి గోపాలకృష్ణ, విలపర్తి శ్రీనివాస్, చాగంటిపాటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. అదేవిధంగా 2014-19 కూటమి హయాంలో చంద్రబాబు బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం తెచ్చేందుకు హామీ ఇచ్చారని, ఆ చట్టాన్ని కూడా తీసుకొచ్చి బ్రాహ్మణ సామాజికవర్గానికి అండగా ఉండాలని కోరారు. వాస్తవానికి 2019 ఎన్నికల ముందు ఈ ఫైల్ ముఖ్యమంత్రి చంద్రబాబు టేబుల్‌పై ఉందని, ఎన్నికల తేదీ రావడంతో ఆగిపోయిందని గుర్తు చేశారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం కూడా తేవాలని వారు కోరారు. ఇప్పటికీ గ్రామాలలో వివాహాలు చేయించే పురోహితులను వివిధ రకాలుగా వేధిస్తున్నారని, ఇటీవల యూ.కొత్తపల్లిలో ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తు చేసారు. అదే విధంగా ఒకప్పుడు అగ్రవర్ణంగా ఉన్నప్పటికీ బ్రాహ్మణ్యం నేడు అణగారిపోయిందని అడ్డా కూలీలుగా పనిచేస్తున్నవారు ఉన్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం తేవాలని కోరారు. ఈచట్టం తీసుకువస్తే కూటమి ప్రభుత్వానికి బ్రాహ్మణ్యం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.

ఏడుగురు రాళ్ళపల్లి పిహెచ్‌సిని సందర్శించిన అపూర్వ భరత్

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని ఏడుగురాళ్ల పల్లెలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు ల్యాబ్‌లో చేస్తున్న టెస్ట్‌లు గురించి కూలంకషంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ తెలుసుకున్నారు. వారి పర్యవేక్షణలో మలేరియా సోకిన పాపకి టెస్ట్ చేయించి పాప యొక్క టెస్ట్ రిజల్ట్ ను స్వయంగా పిహెచ్ సి ల్యాబ్ నందు ఉన్న మైక్రో టెలిస్కోప్ ద్వారా పరీక్షించి పాప రిజల్ట్స్ తెలుసుకోవడం జరిగినది. అనంతరం మెడికల్ ఆఫీసర్‌తో ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ మరియు రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసరాజు, ప్రసన్న, మెడికల్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కువైట్ అగ్నిప్రమాద మృతులకు కువైట్ ప్రభుత్వ సాయం చెక్కులు

- బాధితులకు చెక్కులు అందించిన కలెక్టర్ ప్రశాంతి

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జూన్ నెలలో కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన సంగతి తెలిసినదే అప్పట్లో తక్షణసాయంగా రెండు లక్షలు కంపెనీ వారు ఎనిమిది లక్షలు ప్రభుత్వం వారు 10 లక్షలు మొత్తం 20 లక్షల రూపాయలు చెక్కులు రూపేనా సాయం అందించగా తాజాగా నవంబర్ 21వ తేదీ గురువారం కువైట్ ప్రభుత్వం వారు రూ 12,64,050లు సహాయం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదగా బాధ్యత కుటుంబ సభ్యులకు అందించారు. అప్పట్లో కువైట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన ముగ్గురు మృతులలో మన ఆంధ్రప్రదేశ్‌కు సంబందించి ముగ్గురులో ఇద్దరు మన పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన మొల్లేటిసత్యనారాయణ తండ్రి ముక్తేశ్వర రావు కుటుంబ సభ్యులకు,అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల శ్రీను కుటుంబ సభ్యులకు కలెక్టర్ ప్రశాంతి తన ఛాంబర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి తహసిల్దార్ డి అచ్యుతకుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవునికి నిత్య అన్నదాన పథకానికి రూ.1,1,116లు విరాళం

అన్నవరం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి మండపేట గ్రామ వాస్తవ్యులు పుట్ట గనిరాజు దేవస్థానం ఏఈఓ కొండలరావుకు చెక్కు రూపంలో రూ.1,1,116లు విరాళంగా అందజేశారు. దీనిపై వచ్చి వడ్డీతో పుట్ట కృష్ణ మల్లయ్య, కృష్ణ సూర్య పేరు మీద జూన్ 13వ తారీకు న అన్నదానం జరిపించాలని దాత కోరినారు.

ఇంటీరియం రిలీఫ్ ఫండ్ (ఐఆర్)ను ప్రకటించాలి -ఏటీఏ

ఎటపాక,మేజర్‌న్యూస్ : ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ స్థానిక కార్యాలయం యటపాక నందు అత్యవసర సమావేశం మండల ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కాక రాజు పాల్గొని మాట్లాడుతు 12వ పిఆర్సి కమిటీ నియామకం ఆలస్యం అవుతున్నందున ఇంటీరియం రిలీఫ్ ఫండ్(ఐఆర్) ను ప్రకటించాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓపిఎస్) విధానాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. ఉద్యోగులకు రావలసిన ఎపిజిఎల్ఐ, జిపియఫ్ మరియు సంపాదిత సెలవులకు సంబందించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో అప్క నాగేశ్వరరావు, కుర్సం రాకేష్, గొర్రె రవితేజ, ఇరకం కాంతారావు, కట్టం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మధ్వమత సేవలో మల్లిక సత్రం

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా గోదావరి నది తీరాన ఎన్నో వందల సంవత్సరాల క్రితం నిర్మించి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభిల్లుతూ కాలాంతరం జీర్ణమైపోయిన రాజమండ్రి "మల్లి సత్రం" పూర్వ వైభవం తీసుకురావడానికి ఉత్తరాది మఠాదిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ స్వీయ పర్యవేక్షణలో నిర్మించిన ఆధునిక భవనం రెండు దశాబ్దాలుగా మధ్వ మత సేవలో అగ్రిగామిగా నిలిచింది. ఉత్తరాధి మఠ ప్రాంగణంలో ఉత్తరాధిమఠానికి చెందిన శ్రీ సత్యాధీశ మరియు శ్రీ సత్యాజ్ఞాన తీర్థుల మూలబృందావనాలు వుండటం అందరి అదృష్టంగా ప్రస్తావిస్తారు. ఆనాడు రాజమండ్రి ఉత్తరాది మఠాధికారిగా ముంబై సత్యాధ్యాన విద్యాపీఠ విద్యార్థి సుధా పండితులు అయిన కానుగోవి వాసుదేవాచార్ ను రాజమండ్రి కార్య క్షేత్రంగా స్వామీజీ నియమించారు. పండిత కానుగోవి తొలి ప్రయత్నం లోనే మధ్వ మతానికి అవసరమైన జ్ఞాన యజ్ఞ కార్యక్రమం నిర్వహణకు అనువుగా పాత భవనాన్ని తొలగించి నూతనంగా మల్లిగ సత్రాన్ని నిర్మించారు. 2002 నవంబర్ 24న శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ స్వయంగా నూతన భవనాన్ని ప్రారంభించారు. ఉత్తరాది మఠ పూర్వ యతివరేణ్యులైన శ్రీవిద్యా నిధి తీర్థుల ఆరాధన నాడు ఈ నూతన భవనాన్ని మధ్వమత సేవకు స్వామిజీ అంకితం చేశారు. శ్రీ విద్యానిధి తీర్థ స్వామీజీ గొప్ప మహిమాన్వితులు. వారి ప్రార్థనతోనే రాములు వారు భూమి నుండి పైకి తీసుకొచ్చిన గొప్ప గురువర్యులు అందుకే ఆయన ఆరాధన రోజున ఇటువంటి నూతన భవనాన్ని నిరంతరం జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలు జరగాలన్న సత్సంకల్పంతో శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ చే శీలా ఫలకాన్ని కూడా ఆవిష్కరించి మాధవ గృహస్తులను ఆశీర్వదించారు. ఈ భవనం రాకతో పవిత్ర గోదావరి నది తీరానికి కొత్త శోభ నెలకుంది అనడంలో సందేహం లేదు. ఆనాటి నుండి మధ్వ పీఠాధిపతులందరూ ప్రయాణ సమయంలో ఈ భవనంలో విడిది చేసి దైనందిన అహ్నిక కార్యక్రమాలతో పాటు పూజాది కార్యక్రమాలు జరిపిస్తూ మాధ్వ గృహస్తులకు ఆయా దేవతా మూర్తుల అనుగ్రహాన్ని అందిస్తున్నారు. ఇంతటి విశేష భవనాన్ని అందించిన సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆలోచనకు అనుగుణంగా అనంతరం వచ్చిన సుధా పండితులు సులేభావి నరసింహాచార్యులు కొనసాగించారు. అనంతరం ముంబై సత్యధ్యాన విద్యాపీఠ పూర్వ విద్యార్థి సుధా పండితులు విజయసింహాచార్ రాజమండ్రి ఉత్తరాది మఠాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మధ్వ మతానుసారం వివాహాది శుభకార్యాలతో పాటు ఇతర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు అద్భుతమైన కేంద్రంగా మల్లిక సత్రం నేడు ఎంతో ప్రసిద్ధి చెందింది. గోదావరి తీరంతో శ్రీ మధ్వాచార్యుల వారికి ఉన్న సాన్నిత్యాన్ని నిరంతరం ఈ ప్రాంత పండితులు మరియు ప్రజలు గుర్తు చేసుకుంటూనే ఉంటారు. మధ్వ మతానికి మూలపురుషులైన మధ్వ పరంపరని ప్రారంభించిన మధ్వాచార్యులవారి నుండి నేటికీ 42వ యతివరేణ్యులుగా సత్యాత్మ తీర్థ స్వామీజీ అపర జయతీర్థులుగా ప్రసిద్ధి నొందుతున్నారు కాబట్టే నేడు దేశంలో జ్ఞానయజ్ఞ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూ కోట్లాది మందిని ప్రభావితంచేస్తూ మధ్వ మతాభివృద్ధికి విశేషకృషిచేస్తూన్నారు. ఇంతటి గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం అయినా మల్లిగ సత్ర నిర్మాణానికి గతంలో స్థలమిచ్చిన దాతల యొక్క ఆశయాలను నేటితరంతోపాటు రానున్న తరానికి అందించాలన్న స్వామీజీ ఆశయం పరిపాలించడమే ఇక్కడ ప్రాంత ప్రజల ప్రధాన కర్తవ్యంగా భావించడం గురువు పట్ల ఉన్న భక్తి భావన చాటుతోంది. మల్లిగ సత్ర పున: నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అప్పటి మఠాధికారి పండిత కానుగోవి వాసు దేవాచార్యతో పాటు పురోహిత రంగంలోనే శ్రేష్ట వ్యక్తిగా గుర్తింపు పొందిన యాతగిరి రామాచార్, మరియు ఆధ్యాత్మిక గ్రంథాల రచయిత సత్య ప్రమోదతీర్తుల ప్రియ శిష్యులు యాతగిరి కృష్ణమూర్తి ఆచార్ కుమారులు యాతగిరి పరుశు రామ్ తోపాటు పలువురు మాధ్వ గృహస్థులు ఉన్నారు. మల్లిక సత్రాన్ని విశేషంగాను, అనుకూలంగానూ నిర్మించడంలో శ్రీ సత్యాత్మ తీర్థ ప్రియ శిష్యులు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ద్రోణం రాజు సుందర రామారావు సేవలను నిత్యము స్మరించుకోవలసిన అవసరం ఉందనడంలో సందేహంలేదు.

నవజాత శిశు సంరక్షణపై అవగాహన సదస్సు

చింతూరు,మేజర్‌న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని గురువారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువు సంరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవజాత శిశు కేంద్రం డాక్టర్ హర్ష, డాక్టర్ ధర్మతేజ 'శిశు భద్రత, నాణ్యత, పోషణ మరియు సంరక్షణ' కార్యక్రమంలో ప్రకాశం వంతమైన హక్కు గురించి వివరించారు. ఏయన్‌సి (యాంటి నాటల్ కేర్) వార్డు పిఎంసిఏ (ప్రసవాంతర సంరక్షణ)వార్డు ఎస్ఎన్‌సియు (ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్) ఉన్న తల్లి బిడ్డలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి, సంరక్షకుడు నవజాత శిశువు సంరక్షణ గురించి సమగ్ర సమాచారాన్ని అందుకున్నారు. ఈ సంవత్సరం భద్రత, నాణ్యత మరియు పోషణ సంరక్షణ దీంతో సమలేఖనం చేయబడింది అని అన్నారు. నవజాత శిశువు సంరక్షణ వారాన్ని ప్రతి కుటుంబానికి విలువైన, ప్రభావంతమైన అనుభవంగా మార్చడానికి మనమం దరం కలిసి పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి సూపర్నెంట్ డాక్టర్ ఎం.వి.కోటిరెడ్డి, డాక్టర్ హర్ష, గైనకాలజిస్ట్ శశికళ, డాక్టర్ ధర్మ తేజ, మెడికల్ ఆఫీసర్ కుమారి, హెడ్ నర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియులో చేరిన శానిటేషన్ వర్కర్లు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు సిఐటియులో చేరినట్టు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు రంపచోడవరం సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. సిఐటియుకు అనుబంధంగా హాస్పటల్ శానిటేషన్ వర్కర్లు చేరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతిరాజు మాట్లాడుతూ హాస్పటల్ శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు, ప్రమాద భీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ శానిటేషన్ వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మికులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతి రాజు, హాస్పటల్ శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలపై ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించారు. డిజిటల్ అరెస్ట్ అనేది ఎక్కడా చట్టంలో లేదని, సైబర్ క్రైమ్, ఢిల్లీ లేదా ఈడి పోలీసులమని, మీరు ఆర్డర్ చేసిన పార్సిల్స్ లో డ్రగ్స్, నకిలీ కరెన్సీ ఇతర నిషేధిత వస్తువులు ఉన్నాయని, మిమ్ములను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని ఎవరైనా మీకు కాని, మీ కుటుంబ సభ్యులకు కాని ఫోన్ చేస్తే నమ్మవద్దని, అలాంటి ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని, అటువంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో... పిఠాపురం రూరల్ ఎస్సై గుణ శేఖర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే గ్రామ సభ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో గురువారం జి.రాగంపేట గ్రామంలో రీ సర్వే గ్రామ సభ తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి సూచనల మేరకు డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ కాంతారావు మాట్లాడుతూ రీ సర్వే అనంతరం వచ్చిన సమస్యలను చర్చించి పరిష్కరించడం జరుగుతుందని, వీటిలో ఎల్‌పిఎం, సబ్ డివిజన్, పట్టాదారు పాస్‌పుస్తకాల మంజూరు, ఖాతాలకు మొబైల్ నెంబర్ యాడ్ చేయడం, పట్టాదారు పాస్‌పుస్తకంలో పేరు మార్పు, సవరణలు, వర్గీకరణ, భూమి విస్తీర్ణం, వంటి సమస్యలపై పరిష్కరించడం జరుగుతుందని, కావున భూమి యజమానులు ఈ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని బాబీ, టిడిపి నాయకులు దేవళ్ళ బోస్, దూసర్లపూడి యేసుబాబు, పలువురు టిడిపి నాయకులు, మండల సర్వేయర్ సామోరు, విలేజ్ సర్వేయర్ ఎన్.స్ఫూర్తి, వీఆర్వో కూరపాటి వెంకటేశ్వరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో 75 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కార్యాలయం తెలిపింది.

గౌడ కార్పోరేషన్ డైరెక్టర్‌కు అభినందనలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : గౌడ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సామర్లకోట పట్టణానికి చెందిన బడుగు శ్రీకాంత్‌ను గురువారం నియోజకవర్గంలోని జి.రాగంపేట గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ), టిడిపి నాయకులు దూసర్లపూడి యేసుబాబు, దేవళ్ళ వరప్రసాద్ (బోస్), సాంబత్తుల వెంకటేష్‌లు సామర్లకోటలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

24న అమలాపురంలో శెట్టిబలిజ కార్తీక వనసమారాధన

- మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఆహ్వానం

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ఈనెల 24న శెట్టిబలిజ కార్తీక వన సమారాధన జరుగుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక కొంకాపల్లిలోని సత్తెమ్మ చెట్టు ఆలయం వద్ద అమలాపురం శెట్టిబలిజ సంఘీయుల పాత్రికేయుల సమావేశం గురువారం జరిగింది. ఈ వనసమారాధన పార్టీలకు అతీతంగా జరుగుతుందని, జిల్లాలోని శెట్టిబలిజ సంఘ పెద్దలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, చెల్లుబోయిన వేణు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రెడ్డి సుబ్రహ్మణ్యంతోపాటుగా మాజీ మంత్రులు, ఎంపిలు, అమలాపురం సంఘ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. గత సంవత్సరం జరిగిన వన సమారాధనకు మించి అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు, మహిళలు, యువకులు ఈ వన సమారాధనకు రానున్నారని, దీనికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, వాహనాల నిలుపుదలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని సత్యం తెలియజేశారు. వన సమారాధనకు సంబంధించి విచ్చేసే శెట్టిబలిజ సోదరులకు భోజనాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సందర్భంగా డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండే కాకుండా ఉభయ రాష్ట్రాల నుండి శెట్టిబలిజ నాయకులు, సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా యువకులు ఏ పార్టీ జెండాలు ఈ వనసమారాధనలో ప్రదర్శించకూడాదని, మోటార్ బైక్‌ల సైలెన్స్‌లు తీయడం వంటి పనులు చేయరాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మామిశెట్టి శివరామ ప్రసాద్, చెల్లుబోయిన రాంబాబు, రాయుడు సత్యరుషి, గుత్తుల శ్రీనివాస్, బొంతు సత్తిబాబు, దొంగ శ్రీను, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీనివాస్, రెడ్డి శివాజీ, చొల్లంగి వెంకటరమణ, దంగేటి శ్రీనివాసరావు, వాసంశెట్టి చినబాబు, దొంగ కుమార్‌లతోటుగా ఎస్ఏఎఫ్ యువత పాల్గొన్నారు.

జిల్లాలో శాఖల వారి చేపట్టి ప్రగతి లక్ష్యాలు సాధించాలి

- రెండోవ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుపై శాఖల వారీగా సమీక్ష - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు, సంక్షేమ శాఖల పనితీరు పై శాఖల వారిగా రెండోవ 100 రోజుల కార్యాచరణ అమలుకై నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బి, డిఆర్‌డిఎ, తదితర శాఖల ద్వారా చేపట్టి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాల పురోగతి పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యత నివ్వాలన్నారు. వ్యవసాయ రంగంలో చేపట్టిన కార్యక్రమాల లక్ష్య సాధన సకాలంలో పూర్తి చేయాలన్నారు. భూసార పరీక్షలు, వరితో పాటు ఇతర అంతర పంటలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులను రుణాలు మంజూరు, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా ఋణాల లక్ష్యల ప్రగతిని సాధించాలన్నారు. జిల్లాలో మామిడి, అరటి, కోకో పండ్ల తోటల ప్రగతి పై సమీక్షించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన అంతర్గత రహదారులు, అనుసంధాన రహదారుల నిర్మాణం, నిడదవోలు పట్టెంపాలెం రహదారి అభివృద్ధికి అంచనాలు రూపొందించాలన్నారు. రోడ్లు భవనాలు శాఖ ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతి పై సమీక్షిస్తూ జిల్లాలో రహదారుల అభివృద్ధికి గాను రు. 10 కోట్లతో 120 పనులు మంజూరు కాగా 46 పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తికాగా 19 గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయని, 6 పనులు పూర్తయ్యాయన్నారు. డ్రైన్స్, కల్వర్టర్స్ సంబంధించిన రు. 15 కోట్లతో 74 పనులు మంజూరు కాగా టెండర్లు ప్రక్రియలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ ద్వారా చేపట్టి చేస్తున్న పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన తొలి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రగతి చేపట్టిన పనులను, రెండోవ 100 రోజుల లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గేష్, జిల్లా హార్టికల్చర్ అధికారి బి.సుజాత కుమారి, డిఆర్డిఎ పిడి ఎన్వివిఎస్ మూర్తి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'అటవీ' హక్కులపై అవగాహన సదస్సు

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో కొండపోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు అటవీ హక్కుల చట్టం గురించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమం ద్వారా అటవీ హక్కుల చట్టంపై అవగాహన శిక్షణ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ 2005 డిసెంబర్ 13వ తేదీకి ముందునుండి కొండపోడు వ్యవసాయం తీసుకుంటున్న గిరిజనులకు అటవీ హక్కులపై పూర్తిగా అవగాహన ఉండేవిధంగా ఈఅవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 2005కు ముందు సాగులో ఉన్నవారిలో అర్హులైన వారందరినీ గ్రామ సభ తీర్మానాలతో వారి అర్హతలు బట్టి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులకు అటవీ హక్కుల చట్టంపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2005 డిసెంబర్ 13కు ముందు నుండి సాగు చేసుకుంటున్న భూములకు అర్హులైన గిరిజనులను పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత కమిటీలు ద్వారా పట్టాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 21, 22వ తేదీలు రెండురోజులపాటు అటవీ హక్కుల చట్టంపై రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమానికి రంపచోడవరం, పాడేరు, సీతంపేట, కె.ఆర్.పురం, చింతూరు, పార్వతీపురం ఐ.టీ.డి.ఏలు నుండి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ అధికారులు, అటవీ హక్కుల కమీటీ మెంబర్లు పట్టాదారులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి రీసోర్సు పర్సన్స్‌గా రామ్‌గోపాల్, ఈశ్వరరావు, చంద్రకళ, మోహన్ రావు, సంధ్య వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి అటవీ హక్కుల చట్టం అవగాహన కార్యక్రమంనికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, ఏపీవో జనరల్ డిఎన్‌వి రమణ, ఆర్ఓఎఫ్ఆర్ సెల్ ప్రతినిధి జి.ఆనంద్, యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ సుదీష్, ప్రాజెక్ట్ మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

నియోజవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

జగ్గంపేట,మేజర్‌న్యూస్ : అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భేటీ అనంతరం జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ఎమ్మెల్యే జ్యోతు ల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైన్లు నిర్మించుకునేందుకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరారు. అనంతరం చంద్రబాబు సభ్యత్వ నమోదు మీద, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు మీద దృష్టి పెట్టి నియోజవర్గంలో అధిక శాతం సభ్యత్వాలు, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించాలని ఎమ్మెల్యే నెహ్రూను ఆదేశించారు.

విద్యుత్ అంతరాయం
వినియోగదారులు గమనించగలరు

పెరవలి, మేజర్ న్యూస్ : నవంబర్ 22వ తేదీ శుక్రవారం పెరవలి మండలంలోని 33/11 %ఖఎ% పెరవలి విద్యుత్ ఉపకేంద్రం పరిధి లోని 33 కె.వి పెరవలి ఫీడర్, 11 కెవి మల్లేశ్వరం మరియు ఖండవల్లి ఫీడెర్ మరమత్తులు మరియు లైన్ల మీద చెట్లు కొమ్మలు తొలగింపు నిమిత్తం, ఖండవల్లి ,అన్నవరపుపాడు, పిట్టల వేమవరం, నల్లకులవారిపాలెం మరియు పెరవలి తదితర గ్రామాలకు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును అని నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్ నిడదవోలు వారు తెలియజేశారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాను ఉదయం 04.00 గంటల నుండి ఉదయం 08 :00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 1.00 గంటలనుండి సాయంత్రం 5:00 గంటలవరకు విద్యుత్ఇవ్వబడును. కావున వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము.

పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి పోలవరం ముంపు మండలాల సమస్యలు

– స్పందించిన నాదెండ్ల మనోహర్

ఎటపాక,మేజర్న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలానికి చెందిన తెలుగు యువత నాయకులు, బీజేపీ నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ని అమరావతి రాజధాని వెలగపూడి సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పోలవరం ముంపు మండలాల్లో ఉన్న సమస్యలను వారికి వివరించడం జరిగింది. దీనికి మంత్రి వెంటనే స్పందించి వివిధ శాఖల అధికారులతో మాట్లాడి కొన్నిటిని పరిష్కరించి, మిగిలిన సమస్యలు పరిష్కారానికి నేను సహాయం చేస్తాను అని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది అని తెలుగు యువత నాయకులు, బీజేపీ నాయకుడు తెలిపారు. ఆయనకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి నలజాల శ్రీకాంత్, బిజెపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నలజాల శ్యామ్ పాల్గొన్నారు.

పెద్ద గర్రంగిలో గ్రామస్తులకు పోలీసులు అవగాహన

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని చికిలింత పంచాయతీ పెద్ద గర్రంగిలో గురువారం పోలీసులు గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఐ చిన్న బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనుమతులు లేకుండా పొలాల చుట్టు విద్యుత్ తీగలుఅమర్చినట్లు అయితే కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి సాగు రవాణా, వినియోగం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే తీవ్రమైనచర్యలు ఎదుర్కుంటారని హెచ్చరించారు.ఆన్లైన్లో అప్పులు తీసుకొని మోసపోవద్దన్నారు.

బాలికలు మంచి మార్గంలో నడిచేలా అవగాహన

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో 18 సంవత్సరాలు లోపు బాలికలు మంచి మార్గంలో నడిచే విధంగా బాలికలకు అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఐసిడిఎస్, విద్యాశాఖ, వెలుగు, మెడికల్ అండ్ హెల్త్ శాఖలతో కిసోరి వికాసం శిక్షణ అవగాహన కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఐసిడిఎస్ ద్వారా 18 సంవత్సరాలలోపు బాలికలు చదువుపై దృష్టి పెట్టేవిధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని ప్రతీఆడపిల్ల కుటుంబానికి తెలియజేయాలన్నారు. ఆడపిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఎక్కడైనా 18 సంవత్సరాలు వయసు నిండకుండా బాల్య వివాహాలు జరిగితేదగ్గర్లో ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు తెలియపరిస్తేబాల్యవివాహాలు నిర్మూలించవచ్చనన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 18 సంవత్సరాల లోపు వయసు బాలికలకు విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, వెలుగు, ఐసిడిఎస్, మెడికల్ అండ్ హెల్త్ శాఖలు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలలో

చదువుచున్న బాలికలకు చదువుపై దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏ బాలికైనా డిగ్రీ పూర్తయిన తర్వాత పెళ్లి చేసుకోవాలని, అదేవిధంగా18సంవత్సరాలు నిండకుండా పెళ్లిళ్లు చేసుకుంటే ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడతారన్నారు. 18 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేసుకున్నవారు, వారిని ప్రోత్సహించిన వారు, పెళ్లిలో పాల్గొన్నవారు శిక్ష అర్హులు అవుతారని ఆమె అన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లు పరిధిలో కిషోరి వికాసం కార్యక్రమంపై 18 సంవత్సరాల లోపు వయసు బాలికలకు, శిక్షణకు వచ్చిన వారందరూ గ్రామస్థాయిలో బాలికలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఎక్కడైనా బాలికలను ఎవరైనా ఇబ్బంది పెడితే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుండి కిషోరి వికాసం అవగాహన శిక్షణ కార్యక్రమం లీగల్ సెల్ ప్రొబేషనల్ అధికారి యస్. అశోక్, జిల్లా బాలల సంరక్షణ అధికారి టి.సద్దు, రంపచోడవరం, చింతూరు డివిజన్లకు సంబంధించిన మండల స్థాయి అధికారులకు జిల్లా మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సమక్షంలో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో కిషోరి వికాసంపై బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి, ఎడియం అండ్ హెచ్ఓ జి.శిరీష, వెలుగు ఏపిడి యస్. డేగలయ్య, ఐసిడిఎస్ సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మీ, విజయ గౌరీ, మనమ్మ, వెలుగు డిపిఎం అపర్ణ, అడ్డతీగల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్జిజివో నూతన కమిటీ ఏర్పాటు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఎపి ఎన్జిజివో సామర్లకోట తాలూకా నూతన కమిటీ ఎన్నిక సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు గుద్దాటి రామ మోహనరావు ఆదేశాలతో జరిగిన ఈ ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు కుడిపూడి ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎం సీతారామస్వామి, అసోసియేషన్ అధ్యక్షులు గా వైటి రామారావు, కార్యదర్శిగా ఎస్ శ్రీనివాస్, కోశాధికారిగా ఎ జేజేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా ఆర్ జెమీనా కుమారి, టి సత్యనారాయణ, పి చరణ్ కుమార్, సహాయ కార్యదర్సులుగా డి పీవిఎస్ శ్రీనివాస్, బి అనిల్ కుమార్, మహిళా సహాయ కార్యదర్శి గా డి రమాకుమారి లు ఎన్నికయ్యారు. కాగా నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు.

అపార్ ఆధార్, జియో టేగింగ్‌పై డిఎల్పివో పరిశీలన

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట మండలంలో జరుగుతున్న అపార్ ఆధార్, జియో టాగింగ్ లపై డిఎల్పివో పివాసుదేవరావు ఆరా తీశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి గురువారం ఆయన విచ్చేసారు. ఎంపీడీఓ, సిబ్బంది, ఎంఈవో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న అపార్ ఆధార్ అప్డేషన్ ప్రగతిపై ఎంఈవో 2 పి.పుల్లయ్య ను వివరములు అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో ఎన్పిఐ హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ హిమామహేశ్వరిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఈవో,ఎంపీడివో కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులలో 600 లీ.బెల్లపు ఊట ధ్వంసం

– 6 మద్యం సీసాలు స్వాధీనం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి. డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని మురారి గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే జగ్గంపేట మండలంలోని కాట్రావుల పల్లి గ్రామంలో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 6 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్బి హెచ్ఆర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

– నాబార్డ్ భవనానికి రూ.30.5 లక్షలు మంజూరు

– ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ. శారద

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ కళాశాలను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ. శారద ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.కేశవరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పాఠ్యాంశ బోధన విధానాన్ని, కళాశాలలో త్రాగునీరు, టాయిలెట్స్ మరియు విద్యార్థులకు కావలసిన ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారని, కళాశాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి మరియు ప్రస్తుతం అమలవుతున్న ప్రణాళికను పరిశీలించి తగు సూచనలు చేశారని తెలిపారు. గత 6 సంవత్సరాలుగా అసంపూర్తిగా మిగిలి ఉన్న నాబార్డ్ భవనాన్ని పూర్తి చేయించాలని కోరగా...తక్షణమే స్పందించి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృత్తికా శుక్లా వారికి కళాశాల పరిస్థితిని వివరించి ఎక్యూమ్లేటెడ్ ఫీ ఫండ్ నుండి రూ. 30.5 లక్షలు మంజూరు చేయించారని పేర్కొన్నారు. కళాశాలలో అమలవుతున్న షిఫ్ట్ విధానాన్ని తొలగించి డిసెంబర్ 6వ తారీకు నుండి రెండు పూటలా క్లాసులు జరిగే విధంగాను, డిగ్రీ కళాశాల నూతన భవనంలోకి షిఫ్ట్ అయ్యే విధంగా లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంపై కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు పిటిఏ చైర్మన్ ఇతర కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

పెదపూడిలో కలెక్టర్ షణ్మోహన్ సుడిగాలి పర్యటన

పెదపూడి, మేజర్ న్యూస్ : జిల్లాలో అన్ని ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను(ఎస్డబ్ల్యూపీసీ) వినియోగంలోకి తీసుకురావడంతో పాటు చెత్త నుంచి తయారైన వర్మికంపోస్టు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలే అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం పెదపూడి మండలంలో పర్యటించారు. రామేశ్వరం గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ, ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, పెదపూడిలోని తహసీల్దార్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత రామేశ్వరం గ్రామంలోని గోగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న ఎస్డబ్ల్యూపీసీ షేడ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారుల వివరాలు తెలుసుకున్నారు. ఎస్డబ్ల్యూపీసీ షేడ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇంటింటి నుంచి చెత్తను సేకరించే విధానం,తడి పొడి చెత్తల సగ్రిగేషన్ లోని వివిధ దశలు, వర్మి కంపోస్టు తయారీ, వినియోగం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్మీకంపోస్ట్ వినియోగించి పండిస్తున్న కూరగాయలు, పండ్ల తోటల జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం పల్లె పండుగ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా రామేశ్వరం కొత్త కాలనీలో రూ.13.6 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం పెదపూడి లోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. అదేవిధంగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, అవుట్ పేషెంట్ వివరాలు, నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న అదనపు భవనాలను, ఫార్మసిస్ విభాగం, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. నూతనంగా నిర్మించిన కొత్త భవనానికి ఎలక్ట్రిఫీకేషన్ పనులు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లు మంజూరయ్యేలా చూడాలని ఆసుపత్రి సిబ్బంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్గ్రేడ్ అయినా పెదపూడి సీహెచ్సీ ద్వారా మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఎస్డబ్ల్యూపీసీ షేడ్ లో చెత్త నుంచి సహజ పద్ధతుల్లో తయారు చేస్తున్న అనేక పోషక విలువలతో కూడిన వర్మి కంపోస్టు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఎస్డబ్ల్యూపీసీ షేడ్స్ అన్ని వినియోగంలో ఉండే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిదురతో చేపట్టిన ఈ నిర్మాణ పనులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇసుక ఇతర మెటీరియల్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెదపూడి మండలం తహసీల్దార్ పీవీ.సీతాపతి రావు, ఎంపీడీవో కె. నరేంద్ర రెడ్డి, సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అనూష, ఈవోపీఆర్డీ ఎం. సత్యనారాయణ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ఎంఆర్పి ధరలకే విక్రయించాలి

– నిబంధనలు మీరితే లైసెన్స్‌లు రద్దు

పెద్దాపురం,మేజర్న్యూస్: పెద్దాపురం పట్టణంలోని జిల్లా వ్యవసాయాధికారుల ఆదేశాల మేరకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను గురువారం సహాయ వ్యవసాయ సంచాలకులు కాకర్ల బాబూరావు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో తనిఖీలు చేశారు. దీనిలో భాగంగా పట్టణంలో డి.వి.సూర్య నారా యణ & సన్స్, తాళ్ళూరి సూర్యనారాయణ &సన్స్ ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను తనిఖీ చేయడంజరిగింది.ఎడిఎ బాబూరావు మాట్లాడుతూ పురుగులు, ఎరువులు షాపుల నిర్వహణ జాగ్రత్తగా పాటించాలని, ఓ ఫార్మ్ ఇన్క్లూషన్ లేకుండా ఎరువులు మరియు పిసి ఇన్క్లూషన్ లేకుండా పురుగుల మందులు విక్రయించరాదని, అలా చేస్తే లైసెన్స్ రద్దు చేయబడునని, ఫామ్-ఎన్లో స్టాక్ రిజిష్టర్, ఫామ్-ఎమ్లో బిల్లు లు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎంఆర్పి ధర కన్నా అధిక ధరకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేయబడుతుందని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.కె.వి.లక్ష్మీ (పిఎటు ఎడిఎ), మండల వ్యవసాయా ధికారి కె.సంజయ్‌కుమార్, ఎఇఓలు ప్రసాద్, రాగస్రవంతి, తదితరులు ఉన్నారు.

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను విజయ వంతంగా ముందుకు తీసుకు వెళ్లాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే దిశగా మరియు రైతులు సొంతంగా చదువుకుని అవగాహన పొందడానికి వీలు కల్పించే పుస్తక మరియు ఇతర సాధనాలను ఈ సమావేశములో కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఇందులో భాగంగా వ్యసాయ రంగానికి సంబంధించి సంక్షిప్త మార్గదర్శిని, రైతుల విజయ గాధలు, పురుగు మరియు తెగుళ్ళ యాజమాన్య దీపిక, పెరటి తోటల పెంపకం, ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ వివిద జాతుల పచ్చి రొట్ట పైర్లు, తొమ్మిది సార్వత్రిక సూత్రాలు, ఆరోగ్యము మరియు పోషణ, ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల పాత్ర, సప్త సూత్రాలు-పోస్టర్లు. తొమ్మిది సార్వత్రిక సూత్రాలపై పుస్తకాలు, పెంపైట్‌లు, పోస్టర్లు మరియు ఫోల్డర్లు ఉన్నవి. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ప్రకృతి వ్యవసాయ శాఖ బి.తాతారావు, ప్రాథమిక రంగ శాఖల అధికారులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచురణలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

– ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యత

57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

సామర్లకోట, మేజర్ న్యూస్ : స్థానిక శాఖా గ్రంధాలయం నందు గ్రంథాలయ అధికారిని బందిల రత్నామణి అధ్యక్షతన ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటిగా విద్యార్థిని విద్యార్థులు చే వందేమాతరం జాతీయగీతంతో సభ ప్రారంభమైనది, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా సామర్లకోట పురపాలక సంఘ కమిషనర్ శ్రీవిద్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉన్నారు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క విశిష్టతను గూర్చి మరియు గ్రంథాలయం వినియోగించుకుని అన్నీ పోటీ పరీక్షలకు ఈ గ్రంథాలను ఎంతో ఉపయోగ పడుతుందని వారు కొనియాడారు, ఇప్పుడు కంప్యూటర్ యుగం అయినప్పటికీ గ్రంథాలయం యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని ఆమె మాట్లాడారు, విశిష్ట అతిథిగా విచ్చేసిన %వీనూ% హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ బచ్చు ఫౌండేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరాం కృష్ణ, మరియు తోట గోపాలకృష్ణ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తాండ్ర శ్యాంసుందర్, జడ్పీ హైస్కూల్ హనుమంతరావు తమ తమ సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందించారు గ్రంథాలయాలు మీ పురోగతికి చక్కటి సోపానాలని మీ ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి మీ జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నతమైనవిద్యకు ఎంతో తోడు పడతాయని వారు తెలియజేశారు మరొక్క అతిథి జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ గారు మాట్లాడుతూ సామర్లకోట పట్టణంలో 80 వేల మంది జనాభా ఉన్న పురపాల సంఘం దశాబ్దాల కాలంగా ఒక గ్రంథాలయానికి శాశ్వతమైన భవనం లేకపోవడం విచారించ తగ్గ విషయమని వారు తెలియజేశారు, కమిషనర్ మాట్లాడుతూ తప్పకుండా రానున్న కాలంలో ఈ గ్రంథాలయము స్థల సేకరణ విషయంలో కౌన్సిల్ సమావేశంలో పెట్టి గ్రంథాలయానికి స్థలం ఏర్పాటు చేస్తానని వారు హామీ ఇచ్చారు ది 14 నుండి19 వరకు జరిగిన 57వ వారోత్సవాలో వివిధ పోటీలలో గెలుపొందిని విజేతలకు ముఖ్య అతిథి శ్రీవిద్య చేతుల మీదగా బహుమతి ప్రధానముమరియు ప్రతిభా పురస్కార ప్రశంస పత్రాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సహకరించిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు పాఠకులకు గ్రంథాలయ అధికారిని బంధిల రత్నామణి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఈ ముగింపు సభలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

ఇసుక రీచ్‌ల నిర్వహణలో నిబంధనలు పాటించాలి – ఆర్డీఓ శ్రీకర్

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకం అమలులో నిబంధనలు పాటించాలని కోత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆత్రేయపురం పులిదిండి, నార్కెడిమిల్లి ఇసుక రీచులును పరిశీలించారు. రీచ్ నిర్వహణలో సిబ్బందికి, కాంట్రాక్టర్లుకు తగు సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, ఎస్సై ఎస్.రాము, ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.ఎ ంకట్ రామన్, డిప్యూటి తహశీల్దార్ శ్రీరామ చంద్రమూర్తి, ఆర్ఐ యం.భాను, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇసుక ర్యాంపు కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కువైట్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో రూ.25 లక్షల 28 వేల పరిహారం అందజేత

– ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చెరో 10 లక్షల చొప్పున పరిహారం అందచేత – కలెక్టరు పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జూన్ 12 న కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన జిల్లాకు ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో ఒక్కొక్కరికి రూ.12, 64,000 చొప్పున పరిహారాన్ని అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో బాధిత కుటుంబాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం అందజేసినట్లు తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరు ఛాంబర్‌లో బాధిత కుటుంబ సభ్యులకు రూ.12.64 లక్షల రూపాయల చెక్కులను కలెక్టరు అందచేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి జూన్ 12వ తేదీన కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో పెరవలి మండలం అన్నవరప్పాడుకు చెందిన మృతుడు మీసాల ఈశ్వరుడు సతీమణి మీసాల చిట్టికాసులకు,ఖండవల్లికి చెందిన మృతుడు మొల్లేటి సత్యనారాయణ సతీమణి మొల్లేటి అనంతలక్ష్మిలకు ఒకొక్కరికి రూ.12 లక్షల 64 వేల రూపాయల చొప్పున రు.25 లక్షల 28 వేలు చెక్కుల రూపంలో అంద చెయడం జరిగింది. కేంద్ర విదేశీ వ్యవహారాల చొరవతో ఆమేరకు కువైట్ ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందజేసినట్లు తెలిపారు. ఉపాధి కోసం కువైట్ కు వెళ్లి అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించడం దురదృష్ట కరమని, వారి కుటుంబ సభ్యులకు కలెక్టరు ప్రశాంతి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇప్పటికే ఇద్దరికీ చెరో రూ.10 లక్షల పరిహారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

ఆక్స్ఫర్డ్ విద్యార్థుల విజ్ఞానయాత్ర

పి.గన్నవరం,మేజర్న్యూస్ : పి.గన్నవరం మండలం గల ఆక్స్ఫర్డ్ విద్యార్థులు సుమారు వంద మంది విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా మండలంలో గల పోలీస్ స్టేషన్, మండల తహసీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం , విద్యుత్ సబ్ స్టేషన్, దేవాలయం, చర్చి, మసీద్‌లను ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం నుంచే క్రమశిక్షణ, పెద్దలయందు గౌరవం, తల్లితండ్రులను ప్రేమించడం, మరియు విజ్ఞాన విషయములపై వారి యొక్క అమూల్యమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థ డైరెక్టర్లు ఆర్. గోపినాద్, పద్మావతి, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.